ప్రజాశక్తి
సోమవారం 14 ఆగస్టు 2023
5
శ్రీకాకుళం



'బొల్లినేని మెడిస్కిల్స్'లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలులోని బొల్లినేని మెడిస్కిల్స్‌లో ఎపిఎస్ఎస్‌డిసి, సీడాప్ ఆధ్వర్యాన పేషెంట్ రిలేషన్స్ అసోసియేషన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ ఇడి సిహెచ్.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పిజి ఉత్తీర్ణులై, 20 నుంచి 36 ఏళ్లలోపు వయసు ఉన్న వారు శిక్షణకు అర్హులని చెప్పారు. శిక్షణ కాలంలో ఉచితంగా భోజన, వసతి కల్పిస్తామన్నారు. అనంతరం కార్పొరేట్ ఆస్పత్రిల్లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 7680945357, 7995013422 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నత్తనడకన 'గడప గడపకు' పనులు

- సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పన కేటాయింపు
- పనుల గుర్తింపు, ప్రతిపాదనలు పంపడంలో ఆలస్యం
- పాత పనులకు బిల్లులు రాకపోవడం మరో కారణం
- 1,844 పనులకు 313 మాత్రమే పూర్తి

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఇందులో భాగంగా చేపడుతున్న పనులపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. సచివాలయ పరిధిలో గుర్తించిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. వచ్చే ఏడాదిలో సాధారణ ఎన్నికలు జరగనున్నందున ఈ ఏడాది డిసెంబరు లోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. గడప గడపకూ పనుల పూర్తిపై ప్రభుత్వం తొందరగా ఉన్నా, క్షేత్రస్థాయిలో కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. గతంలో పనులు చేపట్టిన వారికి బిల్లులు రాకపోవడంతో, స్థానిక వైసిపి నాయకులెవరూ ముందుకు రావడం లేదు. దీంతోపాటు ఎమ్మెల్యేలు 'గడప గడపకు' లక్ష్యాలను చేరుకోవడంతో వెనుకబాటు కనిపిస్తోంది. ఇళ్ల సందర్శన పూర్తయితే గానీ పనుల గుర్తింపు, మంజూరుకు అవకాశం లేకపోవడంతో పనులు మందకొడిగా సాగుతున్నాయి.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు, అందిస్తున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఇంటినీ ఎమ్మెల్యేలు సందర్శించేలా ప్రభుత్వం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని గతేడాది మే 11వ తేదీన ప్రారంభించింది. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని అన్ని ఇళ్లకు వెళ్లాలని ప్రజాప్రతినిధులను ఆదేశించింది. ఇందులో భాగంగా వారు పర్యటించిన ప్రాంతాల్లో మౌలిక వసతులు, కనీస సౌకర్యాలు, ప్రజల నుంచి వచ్చే వినతుల కోసం సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పన కేటాయిస్తూ గతేడాది ఆగస్టు 17న జిఒ నంబరు 123ను విడుదల చేసింది. పనుల గుర్తింపు, మంజూరు, నిర్వహణ, పర్యవేక్షణపై ప్రత్యేక మార్గదర్శకాలను వెలువరించింది. అందుకనుగుణంగా జిల్లాలో గతేడాది ఆగస్టు నుంచి ఎమ్మెల్యేలు సచివాలయాల సందర్శన మొదలుపెట్టారు. జిల్లాలో 732 సచివాలయాలు ఉండగా అందరూ కలిపి 457 సచివాలయాలను సందర్శించారు. ప్రజాప్రతినిధుల నుంచి ఇప్పటివరకు 1844 పనులకు సంబంధించి మాత్రమే ప్రతిపాదనలు రాగా, వాటికి పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఇందుకు రూ.59.28 కోట్లు అవసరమని అంచనా వేశారు. ఇప్పటివరకు రూ.9.98 కోట్ల విలువైన 313 రకాల పనులు పూర్తయ్యాయి. మరో 1294 పనులు ప్రగతిలో ఉన్నాయి.



బూర్జ మండలం లక్కుపురంలో అసంపూర్తిగా రోడ్డు నిర్మాణం

'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యేలు సందర్శించిన సచివాలయాలు, పనుల మంజూరు, పూర్తయిన పనుల వివరాలు

నియోజకవర్గం	సచివాలయాలు	సందర్శించినవి	మంజూరు	పూర్తయినవి
పలాస	88	71	320	37
ఆమదాలవలస	87	47	142	39
శ్రీకాకుళం	94	60	183	33
నరసన్నపేట	91	48	247	47
టెక్కలి	89	26	142	41
పాతపట్నం	91	58	177	47
ఇచ్ఛాపురం	94	58	291	24
ఎచ్చెర్ల	98	89	342	45

సాంకేతిక సమస్యలతో పనుల్లో జాప్యం

సచివాలయాల వారీగా గుర్తించిన పనుల జాబితాను ఎంపిడిఒలు సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల శాఖకు పంపుతున్నారు. వాటిలో నిబంధనల ప్రకారం ఉన్న పనులకు ఉన్నతాధికారులు అనుమతులు జారీ చేస్తున్నారు. పనుల్లో అత్యధిక భాగం పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్‌శాఖలకు సంబంధించినవే ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. పంచాయతీరాజ్ ద్వారా చేపడుతున్న పనులపై ప్రభుత్వం కొత్తగా కొన్ని మార్గదర్శకాలు వెలువరించింది. గతంలో రూ.2.50 లక్షల పనిని నామినేషన్ పద్ధతిపై అప్పగించేవారు. కొత్త మార్గదర్శకాల ప్రకారం వాటికీ టెండర్లను పిలవాలని ఉత్తర్వులు ఇచ్చినటు అధికారులు చెప్తున్నారు. ఈ కారణంతో పనుల్లో కొంత జాప్యమవుతున్నట్లు తెలుస్తోంది.

పనులకు ఆసక్తి చూపని నాయకులు

గడప గడపకు పనులు చేపట్టేందుకు గ్రామాల్లో అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలతో పాటు స్థానిక వైసిపి నాయకులు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. పనులు చేస్తున్నా సకాలంలో బిల్లులు రావడం లేదని వారు చెప్తున్నారు.

దీంతోపాటు గతంలో ముఖ్యమంత్రి డెవలప్‌మెంట్ నిధులు (సిఎండిఎఫ్)తో పనులు చేసినా ఆ డబ్బులు ఇప్పటివరకు రాలేదు. సిఎండిఎఫ్ నిధులు మురిగిపోవడంతో బిల్లులు రావడం సందేహంగా ఉంది. పనుల కోసం రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో కొత్తగా డబ్బులు మదుపు పెట్టడానికి ఎవరూ సాహసించడం లేదు. ఫలితంగా పనులు మంజూరవుతున్నా గ్రౌండింగ్ కావడం లేదు.



వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

పారదర్శకంగా ఓటర్ల సర్వే

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - బూర్జ

ఓటర్ల నమోదును పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని కొల్లివలస పోలింగ్ కేంద్రం పరిధిలో చేపడుతున్న ఓటర్ల సర్వేను ఆదివారం పరిశీలించారు. ఓటర్ల సర్వేలో ఏమాత్రం అవకతవకలున్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇంటింటి సర్వే ఈనెల 18వ తేదీ నాటికి శత శాతం పూర్తి కావాలని ఆదేశించారు. లక్ష్యాలను పూర్తి చేయడానికి గడువు తక్కువ ఉండడంతో పనిలో వేగం పెంచాలన్నారు. తొలగింపు ఓటర్లను మరోమారు పరిశీలించాలన్నారు. తొలగింపునకు తగిన ధ్రువపత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. డాక్యుమెంటేషన్ సరిగా లేని బిఎల్‌ఒలపై చర్యలు తప్పవన్నారు.

ఫిర్యాదులు వస్తే చర్యలు

శతశాతం పరిశీలన అనంతరం ఈనెల 28న బిఎల్‌ఒలు రిపోర్టులు సమర్పించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పక పాటించాలని, జాబితాలు రూపొందించడంలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. వాలంటీర్ల పాత్ర ఎక్కడా కనిపించకూడదని, వారి సహకారం తీసుకున్నట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ బి.శాంతి, తహశీల్దార్ ఎస్.రమణారావు, విఆర్‌ఒ రాజారావు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ప్రతి కార్యాలయం, ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు. స్వయంపాలన, సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్యం కొత్త శకానికి ప్రతీక అని అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గతేడాది నిర్వహించిన హర్ ఘర్ తిరంగా విజయవంతమైన నేపథ్యంలో హర్ ఘర్ తిరంగ 2.0 కార్యక్రమాన్ని ఈ ఏడాదీ నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ జెండాలను చెల్లింపు ప్రాతిపదికన పౌరులకు పంపిణీ చేసే బాధ్యతను తపాలా శాఖ చేపట్టిందని పేర్కొన్నారు. జాతీయ జెండా ప్రతి పోస్టాఫీసులో రూ.25కు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోస్టాఫీసుల్లో పది వేల జెండాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు తమ సమీపంలోని పోస్టాఫీసుల నుంచి జెండాలను కొనుగోలు చేసి ఇళ్లపై ఎగురవేయాలని కోరారు.

రక్తదానంతో ప్రాణదానం

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రక్తదానం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలోని పాతబస్టాండ్ ఆవరణలో శ్రీ ధర్మశాస్త్ర సన్నిధానం ట్రస్టు ఆధ్వర్యాన నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. బరాటం సంతోష్ గురుస్వామి, శిష్య బృందం ఆధ్వర్యాన నిర్వహించిన శిబిరంలో 116 మంది యువతీ యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణ త్యాగాలు, బలిదానాల వల్ల దేశ స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ సర్వజనాసుపత్రి, రెడ్‌క్రాస్ సొసైటీ, న్యూ బ్లడ్ బ్యాంక్ శ్రీకాకుళం, లయన్స్ ఇంటర్నేషనల్, జెమ్స్ హాస్పిటల్, సిఎస్‌వి బ్లడ్ బ్యాంకులకు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్‌పి జి.ఆర్ రాధిక, ఎఎస్‌పి టి.పి విఠలేశ్వర్, శ్రీ ధర్మశాస్త్ర సన్నిధానం ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేసిన వారితో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

గుండెపోటుతో ఎంపిడిఒ మృతి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్



విశ్వేశ్వరరావు (ఫైల్)

సారవకోట మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.విశ్వేశ్వరరావు (54) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. వృత్తిరీత్యా సారవకోటలో పనిచేస్తున్న ఆయన విజయనగరం జిల్లా రాజాంలో స్థిర నివాసం ఉంటున్నారు. మూడు రోజుల కిందట విధుల్లో ఉండగా గుండె నొప్పి రావడంతో జెమ్స్ ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స అవసరమని చెప్పడంతో, అక్కడే ఉంచి చికిత్స అందించారు. ఆదివారం శస్త్రచికిత్స చేయాల్సి ఉండగా, ఉదయం మరోసారి గుండెపోటు రావడంతో ఆయన మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. విశ్వేశ్వరరావు మృతిపై జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వ్యక్తిగతంగా అందరి అభిమానాన్ని పొందడమే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వర్తించే వారని గుర్తుచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కృష్ణమూర్తి భావితరాలకు మార్గదర్శి

- కమ్యూనిస్టు విలువలకు ప్రతిబింబం
- 80వ జన్మదిన సభలో కొనియాడిన వక్తలు

ప్రజాశక్తి - సోంపేట, పలాస

సిపిఎం సీనియర్ నాయకులు పాతిని కృష్ణమూర్తి భావితరాలకు మార్గదర్శి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోంపేట మండలంలోని మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కృష్ణమూర్తి 80వ జన్మదినోత్సవ సభను ఆదివారం నిర్వహించారు. కృష్ణమూర్తి జీవిత చరిత్ర 'ఉద్యమపథంలో నా జ్ఞాపకాలు' పుస్తకాన్ని, ప్రజాశక్తి వెలువరించిన జన్మదిన ప్రత్యేక సంచికను రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, ప్రజాశక్తి దినపత్రిక ఎడిటర్ బి.తులసీదాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ కృష్ణమూర్తి మాస్టారు ఉపాధ్యాయునిగా ఎంతోమందిని విద్యావంతులను చేశారని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే ప్రజా, ఉపాధ్యాయ ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. ప్రజల కోసం పోరాడి జైలు జీవితాన్ని అనుభవించారని గుర్తుచేశారు. కమ్యూనిస్టుగా ఉద్దాన ప్రాంత అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేశారని కొనియాడారు.



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న మంత్రి అప్పలరాజు, వీరయ్య, తులసీదాస్, గోవిందరావు తదితరులు

కమ్యూనిస్టు విలువలకు ప్రతిబింబం

కమ్యూనిస్టు విలువలకు పాతిన కృష్ణమూర్తి ప్రతిబింబం అని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. ఆర్థిక పోరాటాలకే పరిమితం కాకుండా సామాజిక, సాంస్కృతిక రంగాల్లో కృషి చేశారని చెప్పారు. కమ్యూనిస్టులు వ్యక్తిగత, కుటుంబ జీవితం ప్రజా ఉద్యమంతో ఎలా మమేకం కావాలో ఆచరించి ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. ప్రజలను కదిలించడంలో, నలుగురిని మెప్పించడంలో ఆయన పాటించిన విలువల ప్రభావం కనిపిస్తుందన్నారు. పోలీసులు ఎన్‌కౌంటర్ చేస్తారని తెలిసినా తనను తాను రక్షించుకునేందుకు నాయకుల పంచన చేరలేదని, పోలీసులను ఎదుర్కోవడానికే సిద్ధపడ్డారని చెప్పారు. ప్రజల కోసం జైలు జీవితాన్ని అనుభవించారు తప్ప పోలీసులకు లొంగిపోలేదన్నారు. పోలీసుల చిత్రహింసలు కమ్యూనిస్టుగా ఆయన అంకితభావాన్ని నీరుగార్చలేకపోయాయని తెలిపారు. ఉపాధ్యాయులు, రైతులు, కూలీల సమస్యలతో పాటు మామిడిపల్లిలో విద్య, వైద్యం, రవాణా, తాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రజలను కదిలించి పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఉద్యమాల్లో కృష్ణమూర్తికి ఆయన సతీమణి రోహిణమ్మ తోడ్పాటును అందించారన్నారు.



కృష్ణమూర్తిని సత్కరిస్తున్న మంత్రి అప్పలరాజు తదితరులు

కృష్ణమూర్తి జీవితం స్ఫూర్తిదాయకం

మామిడిపల్లిలో ఉద్యమ పునఃనిర్మాణంలో కృష్ణమూర్తి కీలకపాత్ర పోషించారని ప్రజాశక్తి దినపత్రిక ఎడిటర్ బి.తులసీదాస్ అన్నారు. మూఢాచారాలు, వెనుకబాటుతనం, బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలపై ఉద్యమించారని తెలిపారు. ఆదర్శ వివాహాలు, గ్రామ బావిలో దళితులతో నీరు తోడించడం, సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసి కుల వివక్షను ఎదురించారన్నారు.

కమ్యూనిస్టులు అంటే దైవ భక్తికి దూరంగా ఉండే వారని ప్రజలు భావిస్తున్న రోజుల్లో మామిడిపల్లిలో అమ్మవారి సంబరాలను నిర్వహించి, గ్రామస్తులందరినీ ఏకతాటి పైకి తీసుకొచ్చారని చెప్పారు. 1999 ఎన్నికల్లో సోంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని సిపిఎం కోరినప్పుడు గెలుపోటములను చూడకుండా ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి పోటీ చేశారని చెప్పారు. 56 ఏళ్ల పాటు సర్పంచ్‌గా సిపిఎం అభ్యర్థులు ఉండడం మామిడిపల్లి ప్రత్యేకత అన్నారు. మామిడిపల్లి సర్పంచ్‌గా కృష్ణమూర్తి రెండుసార్లు ఎన్నికై ప్రజలకు సేవ చేశారన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం కృష్ణమూర్తిని ఘనంగా సత్కరించారు.

కృష్ణమూర్తి తనయుడు నరేంద్ర వర్మ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు, పిరియా రాజారావు, ఎంపిపి నిమ్మాన దాసు, వాణిజ్య పనుల శాఖ మాజీ డిప్యూటీ కమిషనర్ జుత్తు తాతారావు, మామిడిపల్లి సర్పంచ్ పాతిని శేషగిరి, ఎంపిటిసి దున్న మాధవరావు, రైతుసంఘం నాయకులు ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.లోకనాథం, గొరకల లింగరాజు, గొరకల లక్ష్మీనారాయణ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, ఆమదాలవలస





జగన్ (ఫైల్)

శ్రీకాకుళం నగరంలోని ఆదివారంపేట వద్ద ఆదివారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఆమదాలవలస పట్టణానికి చెందిన మండా జగన్ (27), పూజారిపేటకు చెందిన నాయుడు సత్యనారాయణ (42) మృతి చెందారు. మెట్టక్కివలసకు చెందిన మండల ఈశ్వరరావు గాయాలపాలయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... తమ స్నేహితునికి అనారోగ్యం కావడంతో శ్రీకాకుళంలోని ఆస్పత్రిలో చేర్పించేందుకు 108 వాహనంలో ఎక్కించారు. ఆమదాలవలస నుంచి ఆ వాహనం వెనుక జగన్, సత్యనారాయణ, ఈశ్వరరావు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఆదివారంపేట వద్దకు వచ్చేసరికి ద్విచక్ర వాహనంపై ఎదురుగా వస్తున్న శ్రీకాకుళం రూరల్ మండలం లంకాంకు చెందిన ఇద్దరు యువకులు వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ఘటనలో జగన్ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలపాలైన సత్యనారాయణను 108 వాహనంలో రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమించడంతో ఆస్పత్రిలో మృతి చెందాడు. గాయాపాలైన ఈశ్వరరావును మెరుగైన చికిత్స నిమిత్తం కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఢీకొట్టిన యువకులకు గాయాలు కావడంతో ఆస్పత్రిలో చేరారు. మృతుడు జగన్ అయ్యప్పస్వామి ఆలయంలో అర్చకుడుగా చేస్తున్నాడు. ఇంకా వివాహం కాలేదు. సత్యనారాయణ వంట పనులు, టైలరింగ్ చేస్తున్నాడు. అతనికి భార్యతో విభేదాలు ఉండడంతో తల్లితో కలిసి ఉంటున్నాడు. రిమ్స్ అవుట్‌పోస్టు పోలీసులు కేసు నమోదు చేశారు.



సత్యనారాయణ (ఫైల్)

రాష్ట్రస్థాయి అవార్డుకు స్వాతి ఎంపిక

ప్రజాశక్తి - పొందూరు



విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన కొంచాడ గ్రామ సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ బెవర స్వాతి రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ నుంచి స్వాతికి సమాచారం అందింది. సచివాలయాల్లో పనిచేస్తున్న పశు సంవర్ధకశాఖ సహాయకులు అందించే పలురకాల సేవలకు రాష్ట్రస్థాయిలో ముగ్గురు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారు. వారిలో స్వాతి మూడో స్థానంలో నిలిచింది. ఈనెల 15న అమరావతిలో నిర్వహించనున్న 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందుకోనున్నారు. రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక కావడంపై పశుసంవర్ధకశాఖ, సచివాలయ ఉద్యోగులు ఆమెకు అభినందనలు తెలిపారు.

అరసవల్లికి ప్రముఖుల తాకిడి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, శాసనమండలి సభ్యులు బి.జగదీశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ జాయింట్ సెక్రటరీ కె.హరిత కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం సందర్శించారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. స్వామి వారి శేషవస్త్రాలు, చిత్రపటాలను ఆలయ ఇఒ వి.హరిసూర్యప్రకాష్ అందజేశారు.

రూ.5.25 లక్షల ఆదాయం

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయానికి ఆదివారం రద్దీ పెరిగింది. దీంతో టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.2,36,400, విరాళాల రూపంలో రూ.93,051, ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.1,95,805 ఆదాయం సమకూరినట్లు ఇఒ హరి సూర్యప్రకాష్ తెలిపారు.





మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

క్రీడల్లో యువత రాణించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్
క్రీడల్లో యువత రాణించి జిల్లా కీర్తి ప్రతిష్టలు పెంచాలని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. నగరంలోని అంబేద్కర్ భవనంలో ఐదో రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్-23 పోటీలను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీల్లో గెలుపు, ఓటములు సర్వసాధారణమని అన్నారు. పట్టుదలతో ప్రయత్నిస్తే గెలుపు సాధ్యమవుతుందని చెప్పారు. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జసవ రాజేష్‌రెడ్డి, టోర్న మెంట్ చీఫ్ ఆర్గనైజర్ టి.శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


తేజేశ్వరరావుతో మాట్లాడుతున్న వీరయ్య

సిటిఆర్‌కు వీరయ్య పరామర్శ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్
సిఐటియు రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.వీరయ్య సిపిఎం సీనియర్ నాయకులు చౌదరి తేజేశ్వరరావును పరామర్శించారు. ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు సతీమణి చౌదరి సంపూర్ణమ్మను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు ఉన్నారు.


రక్తదానం చేస్తున్న యువకులు

35 మంది రక్తదానం

కవిటి : మనం చేసే రక్తదానం ఎంతోమందికి ప్రాణదానం చేస్తుందని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. మండలంలోని బల్లిపుట్టుగకు చెందిన వంశీకృష్ణ జ్ఞాపకార్థం పలు స్వచ్ఛంద సంస్థలు ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించాయి. 35 మంది యువకులు రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేటి యువతలో సామాజిక స్పృహ మెండుగా ఉందని, ఎంతో మందికి ఉపయోగపడే ఇటువంటి రక్తదాన శిబిరాలు భవిష్యత్‌లో మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాశీసాహు, బార్ల చినబాబు, బార్ల సతీష్, బార్ల ప్రదీప్, పూడి సందీప్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


కవిటి : మట్టిని సేకరిస్తున్న ఎమ్మెల్సీ రామారావు

ప్రజాశక్తి- కవిటి
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, సమాజంలోని ప్రతి వ్యక్తి ప్రకృతితో మమేకమవ్వాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. నా భూమి-నా దేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుసుంపురం, దుగానపుట్టుగ గ్రామాల్లో ఆదివారం మొక్కలు నాటి మట్టిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ మొక్కలు నాటాలని సూచించారు. ఎందరో త్యాగధనుల నిస్వార్థ కృషి నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్య్రమని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారి త్యాగాలు మరువకుండా వాటిని స్మరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి


వజ్రపుకొత్తూరు : మట్టిని సేకరిస్తున్న నాయకులు

కడియాల ప్రకాష్, వైస్ ఎంపిపి కర్రి గోపయ్య, దుగానపుట్టుగ, కుసుంపురం, బెజ్జిపుట్టుగ సర్పంచ్‌లు డి.భద్రాచలం, ఉర్మిళ బిసాయి, నారాయణ స్వామి, నాయకులు శివ బిసాయి, కర్రి సత్యం, ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, ఎంఇఒ ధనుంజయ మజ్జి, ఎపిఎం గోవిందరావు పాల్గొన్నారు.

అమరుల సేవలు మరువలేనివి

టెక్కలి : దేశ స్వాతంత్య్ర పోరాటంలో అసువులు బాసిన అమర వీరుల సేవలు మరువలేనివని ప్రజాచైతన్య కళాసమితి టెక్కలిశాఖ వ్యవస్థాపకులు చిలకల కృష్ణారావు అన్నారు. మేరా మిటీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో 75 అడుగుల జాతీయ పతాకాన్ని ఊరేగించారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీని విశ్రాంత ప్రిన్సిపాల్ రెయ్యి పున్నయ్య జెండా ఊపి ప్రారంభించారు. మెయిన్‌రోడ్డు, వేదిక, ప్రజా చైతన్య కళా సమితి భవనం వరకు ర్యాలీ సాగింది. అనంతరం విద్యార్థులకు వ్యాస, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మెళియాపుట్టి, నందిగాం ఎంఇఒలు మల్లారెడ్డి పద్మనాభం, వాసిరెడ్డి చిన్నారావు, గణపతి, తూతు భాస్కరరావు, ఆర్.వి.రమణమూర్తి, దేవాది సునీత, గున్న ప్రసాదరావు, ఢిల్లేశ్వరరావు, మార్కండేయులు, సూర్యారావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు అన్నారు. మండలంలోని నగరంపల్లి పంచాయతీ ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా సర్పంచ్ దువ్వాడ పద్మావతి అధ్యక్షతన మేరీ మిట్టి-మేరీ దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి బమ్మిడి మోహనరావు, ఉప సర్పంచ్


టెక్కలి : ర్యాలీని ప్రారంభిస్తున్న పున్నయ్య

ప్రతినిధి యదల్ల పాపారావు, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, మావిడి గోపి, సిలచలం, గౌతమ్, వార్డు మెంబర్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : పర్యావరణం పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ప్రతిఒక్కరూ ప్రకృతితో మమేకమవ్వాలని ఎంపిడిఒ సిహెచ్.వి.రమణమూర్తి అన్నారు. ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా తలగాంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పేడాడ రమేష్, సర్పంచ్ హనుమంతు వెంకటేశ్వరరావు, ఎపిఒ బగాది ప్రసాదరావు, డ్వాక్రా గ్రూపు సిసి పద్మ పాల్గొన్నారు.


టెక్కలి రూరల్ : మొక్కను నాటుతున్న పద్మ

విఒఎల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి- కంచిలి
విలేజ్ ఆర్గనైజేషన్ ఏజెంట్లు (విఒఎ)ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కంచిలి మార్కెట్ యార్డు ఆవరణలో ఆదివారం నిర్వహించిన క్లస్టర్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వెలుగు సంస్థలో పని చేస్తున్న విఒఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిబిఐ, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని రకాల బకాయిలు చెల్లించాలన్నారు. విఒఎల ఉపాధిని దెబ్బతీసే మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలన్నారు. సంఘాలను విడగొట్టడం, కలపడం లాంటి పనులు సెర్ప్ అధికారులే చేయడం సరైనది కాదని అన్నారు.

వయసు పైబడిన వారికి, అనారోగ్యంతో ఉన్న వారికి కుటుంబ సభ్యులకు విఒఎలుగా అవకాశం కల్పించాలి. జెండర్, వయసు, చదువు పేరుతో తొలగింపులు ఆపాలన్నారు. వేతనాల చెల్లింపు చెక్కులపై సిసి, ఎపిఎం


మాట్లాడుతున్న మహాలక్ష్మి

సంతకాలు లేకుండా చూడాలన్నారు. రికవరీ పేరుతో వేతనాల కోత విధించడం సరికాదన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి.అశిరినాయుడు, జిల్లా కోశాధికారి ఎ.దుర్గ, సిఐటియు మండల నాయకులు ఎస్.లక్ష్మీనారాయణ, ప్రభావతి, ధనలక్ష్మి, రాజేశ్వరి, ద్రౌపతి, తోయిజాక్షి, నిర్మల లోకనాథం, మోహనరావు, యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.ధనలక్ష్మి, జి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆందోళన

కొత్తూరు : మండలంలోని కురిగాంలో సాంఘీక సంక్షేమ వసతిగృహం మూసివేతను ఉపసంహరించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బి.తరుణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ఆధ్వర్యాన ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతిగృహ వార్డెన్ టి.కృష్ణారావుకు ఇచ్చిన షోకాజు నోటీసును సాంఘీక సంక్షేమ డెప్యూటీ డైరెక్టర్ వెనక్కు తీసుకోవాలని డిమాండు చేశారు. డిడి వసతిగృహాన్ని సందర్శించాలని కోరారు. వార్డెన్ లేకపోవడంతో వసతిగృహాన్ని మూసివేశారని, ప్రత్యామ్నాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రామారావు, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

విద్యార్థికి గాయాలు

బూర్జ : మండలంలోని తోటవాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం నిర్వహించిన ఆట పోటీలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి సనపల శ్రీనివాసరావు గాయపడ్డాడు. వెంటనే ఉపాధ్యాయులు ప్రయివేటు వైద్యునితో ఇంజిన్ వేయించి ఇంటింటికీ పంపించేశారు. గాయం ఎక్కువై నొప్పి రావడంతో ఆదివారం రాగోలు జెమ్స్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆరోగ్యశ్రీ ద్వారా సోమవారం శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని తండ్రి లక్ష్మణరావు తెలిపారు. నిరుపేదలైన తాను తన కుమారునికి వైద్యం ఎలా చేయించాలో అర్థం కావడం లేదని వాపోయాడు. ఉపాధ్యాయులు, దాతలు స్పందించి తమ కుమారుని వైద్యానికి సహకరించి ఆదుకోవాలని కోరుతున్నాడు.


మృతదేహానికి నివాళ్లర్పిస్తున్న స్థానికులు

సిఆర్‌పిఎఫ్ జవాన్ మృతి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు
మండలంలోని కొత్తపేటకు చెందిన సూరాడ రామారావు (53) అనారోగ్యంతో బాధపడుతూ శ్రీకాకుళంలోని జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఈయన బెంగళూరులో సిఆర్‌పిఎఫ్ ఎఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. కొత్తపేట సముద్రతీరంలో తండ్రి కృష్ణమూర్తి చితికి నిప్పంటించి అంత్యక్రియలు నిర్వహించారు. శ్రీకాకుళం ఎఆర్ పోలీసులు మృతదేహంపై జాతీయ జెండా కప్పి పుష్ప గుచ్ఛంతో నివాళ్లర్పించారు. అనంతరం గాలిలో మూడు రౌండ్లు కాల్పులు నిర్వహించి గౌరవ వందనం సమర్పించారు. మృతుడు 30 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేశారు. మృతుడి భార్య గతేడాది మృతి చెందింది. ఈయనకు అర్జున్, రమ్య అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. సిఆర్‌పిఎఫ్ నుంచ రూ.50 వేలు అంత్యక్రియల ఖర్చులకు మృతుడి తండ్రికి అందజేశారు.



మాట్లాడుతున్న తులసీదాస్‌రెడ్డి

కష్టపడితే ఉజ్వల భవిష్యత్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం
విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని స్వర్ణభారతి విద్యా సంస్థల చైర్మన్ చాటల తులసీదాస్‌రెడ్డి అన్నారు. స్థానిక స్వర్ణభారతి జూనియర్ కళాశాలలో ఆదివారం ఘనంగా ఫ్రెషర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. తోటి విద్యార్థులతో స్నేహభావంతో మెలగాలన్నారు. క్రమశిక్షణతో ఉంటే ప్రగతికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సంస్కృతిక, సినీ పాటలకు వేసిన డాన్స్‌లు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో విద్యా సంస్థల కో-ఆర్డినేటర్ చాటల నీలిమ, ప్రిన్సిపాల్ జయప్రకాష్, చాట్ల రాము, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

టిడిపిలో పలువురి చేరిక

సోంపేట: మండలంలోని పాలవలస పంచాయతీ బురదపాడుకు చెందిన పలువురు వైసిపి సానుభూతిపరులు ఆదివారం టిడిపిలో చేరారు. జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్థానిక ఎమ్మెల్యే అశోక్ సమక్షంలో గ్రామానికి చెందిన 80 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరికి ఎంపీ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దిల నాగేశ్వరరావు, సూరాడ చంద్రమోహన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి దాస్

అశోక్‌తో అభివృద్ధి శూన్యం

సోంపేట: ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలు బెందాళం అశోక్‌ను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసింది శూన్యమని ఎంపిపి నిమ్మ దాస్ అన్నారు. ఆదివారం సోంపేటలో విలేకరులతో మాట్లాడారు. అలాగే ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడకు రెండుసార్లు అవకాశం ఇస్తే ఈ జిల్లాకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. ఈ నాలుగేళ్లలో సిఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలోనే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో జింకిభద్ర, బెంకిలి సర్పంచ్ ప్రతినిధులు, ఉప సర్పంచ్‌లు ఉన్నారు.

గద్దర్‌కు నివాళి

కొత్తూరు : గద్దర్ తన రచనలు, పాటల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేశాయని బుద్ధిష్ట యూనియన్ ఆఫ్ జిల్లా అధ్యక్షులు బొడ్డేపల్లి కృష్ణారావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. తొంపల తిరుపతిరావు, ఎం.మహేష్ కుమార్, జి.రామారావు, ఆర్.రాజారావు, జ.తిరుపతి రావు, టి.రాము, జమ్మయ్య, బి.గుమ్మయ్య, ఎం.త్రినాథ రావు, వి.కృష్ణారావు, బాలకృష్ణ పాల్గొన్నారు.


చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు


సమస్యలు తెలుసుకుంటున్న చైర్మన్ గిరిబాబు

వార్డుల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి- పలాస
పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డు పురుషోత్తపురంలో ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేవా? అంటూ ఇంటింటికీ వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి ఎవరికైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. వెంటనే సంక్షేమ తక్షణమే పథకాలను అందించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ప్రతి వార్డులో కాలువలు, సిసి రోడ్లు నిర్మించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం సచివాలయం కన్వీనర్, చైర్మన్ సతీమణి, మాజీ కౌన్సిలర్ బల్ల ఉషారాణికు అవార్డు ప్రజలు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దున్న సత్యం, వైసిపి నాయకులు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.


హక్కు పత్రాలను అందజేస్తున్న తిలక్

భూ సర్వేతో శాశ్వత పరిష్కారం

నందిగాం: భూముల రీ సర్వేతో లబ్ధిదారులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని బోరుభద్ర పంచాయతీలోని కంచూరులో సర్పంచ్ కవిటి ఎర్రన్న అధ్యక్షతన జగనన్న శాశ్వత భూహక్కు -భూరక్ష పథకంలో భాగంగా లబ్ధిదారులకు గ్రామ కంఠంలో నిర్మించిన గృహాలకు సంబంధించి పత్రాలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 70 ఏళ్ల క్రిందట భూములకు సంబంధించి సర్వే నిర్వహించారని, ఆ తర్వాత సిఎం జగన్ ప్రస్తుతం భూ సర్వే చేయిస్తున్నారని అన్నారు. గ్రామకంఠంలో ఉన్న ఇళ్లకు సంబంధించి ఇంటి హక్కు పత్రాలు అందజేస్తున్నారని అన్నారు. వీటి ద్వారా బ్యాంకుల్లో లబ్ధిదారులు రుణాలు పొందవచ్చునని తెలిపారు. ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల్లో రీసర్వే అనంతరం ఎక్కడ తప్పులు దొర్లకుండా రైతులకు భూ హక్కు పత్రాలు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎర్ర చక్రవర్తి, డిఎల్‌పిఒ ఐ.వి.రమణమూర్తి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, సర్వే డిటి శ్రీనివాసరావు, కార్యదర్శి రమణబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాంత్ పర్యటన

ప్రజాశక్తి- మెళియాపుట్టి
మండలంలో పడ్డ, గొడ్డ, అప్పోజిపేట తదితర గ్రామాల్లో తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ శనివారం రాత్రి పర్యటించారు. గొడ్డలో జి.వెంకటరావు కుమారుడు ఇటీవల మృతి చెందడంతో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే సర్పంచ్ పెద్దబొంతు ఆదిలక్ష్మి, అప్పారావు, కైలాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. అప్పోజిపేటలో ఎంపిటిసి మాజీ సభ్యులు ఎస్.నీలయ్యను కలిశారు. పడ్డలో మాజీ సర్పంచ్ విశ్వనాథ్ బిసాయిను, లక్ష్మో మజ్జి, జగబంధును కలిశారు. కార్యక్రమంలో భాగంగా


పరామర్శిస్తున్న శ్రీకాంత్

శ్రీకాంత్‌కు విశ్వనాథ్ బిసాయి దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ప్రతినిధి పాడి అప్పారావు, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ అనుపాన రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు పెద్దింటి చంద్రరావు, సిద్దిపాలెం గౌరీస్, బోసి రామారావు, గణేష్ ప్రధాన్, పి.ఆదిలక్ష్మి, ఉర్లాన ఋషి, రవీంద్ర జన్నా, ఎస్.సాయి, నక్క వెంకటరావు, వాబ జగన్ పాల్గొన్నారు.

పట్టుశాలీల సంక్షేమానికి కృషి

శ్రీకాకుళం అర్బన్ : పట్టుశాలీల సంక్షేమానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ సంఘం నగర అధ్యక్షులు గుంటుకు చంద్రశేఖర్ అన్నారు. నగరంలోని ఎల్‌బిఎస్ కాలనీలో ఉన్న పట్టుశాలీ భవనంలో ఉత్తరాంధ్ర జిల్లాల పట్టుశాలీ సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బిసి-బి సీరియల్ నంబరు 17లో ఉన్న పద్మశాలీ, పట్టుశాలి, దేవాంగుల, శనాపతుల, శాలి వాహన తరగతుల్లో పట్టుశాలీలు 22 వేల మంది మాత్రమే ఉన్నట్టు చూపుతున్నారని అన్నారు. దీనివల్ల రాజకీయంగా, ఇతర అవకాశాల్లో పట్టుశాలీలు నష్టపోతారని అన్నారు. అలాగే సచివాలయాల్లో ఇస్తున్న కులధ్రువీకరణ పత్రాల్లో పట్టుశాలి అన్న తరగతి లేకుండా చేసిన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని చెబుతున్నారని అన్నారు. ఈ దశలో పట్టుశాలీలను


మాట్లాడుతున్న చంద్రశేఖర్

పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పాలిశెట్టి మల్లిబాబు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ బొల్లా లలితకుమారి, విశ్రాంత తహశీల్దార్ ఎం.ఖాళీప్రసాద్, పాలిశెట్టి మధుబాబు, పి.రామకృష్ణ, డాక్టర్ మందుల మోహనరావు, కైలాసరావు, ఈశ్వరరావు, ఏసుబాబు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

కవిటి: స్థానిక ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యాన కవిటిలో ఆదివారం అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. కవిటి వీధుల్లో భిక్షాటన చేస్తూ జీవించిన ముక్కి లలిత ఆరోగ్యం క్షణించి వెలుగు కార్యాలయం పరిసర ప్రాంతాల్లో శనివారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉషోదయ యువజన సంఘం అధ్యక్షుడు పాండవ శేఖర్, స్థానికులు, పోలీసుల సహకారంతో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు.


మాట్లాడుతున్న తేజేశ్వరరావు

స్థానికులకు అవకాశం ఇవ్వాలి

కొత్తూరు: పాతపట్నం నియోజవర్గానికి స్థానికులకే ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని పారిశ్రామిక వేత్త సిరిపురం తేజేశ్వరరావు కోరారు. స్థానిక బోర సూర్య నారాయణ కళ్యాణ మండపంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కుటుంబ వారసత్వ, వలస నాయకులను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తాను నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో అనేక వనరులు ఉన్నాయని, ముఖ్యంగా వంశధార ప్రాజెక్టును వినియోగిస్తే సస్యశ్యామలం అవుతుందని అన్నారు. విద్య, వైద్యం వంటి మౌలిక వసతులపై దృష్టిసారించాల్సి ఉందన్నారు. సాగునీటి వనరుల అభివృద్ధికి చిన్న తరహా ప్రాజెక్టులు నిర్మిస్తే బాగుంటుందని అన్నారు. తనకు అవకాశం ఇస్తే వీటిపై దృష్టిపెడతానని హామీనిచ్చారు. ఈయనతో పాటు మామిడి చినబాబు, లింగాల వెంకట కృష్ణ, చంద్రరావు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకున్న జడ్జి



జలుమూరు: దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగంలోని ముఖలింగేశ్వర స్వామిని ఎస్‌సి, ఎస్‌టి కోర్టు జడ్జి, నాలుగో అదనపు జిల్లా జడ్జి సింగలూరి మహేందర్ ఫణికుమార్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో స్థల మహత్యం, ఆలయ నిర్మాణగాథలను వివరించి తీర్థప్రసాదాలను అర్చకులు అందజేశారు. ఆలయ గోడలపై ఉన్న శిల్ప సంపదను తిలకించారు.

జనసేన సంతకాల సేకరణ

కవిటి: ఉద్దానం కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారానికి జనసేన ఆధ్వర్యాన చేపడుతున్న లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం నిర్వహించారు. ఇచ్ఛాపురం జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు నేతృత్వంలో జనసేన నాయకులు, జనసైనికులు ఇంటింటికీ, కిరాణా, పాన్, టిఫిన్ షాపుల్లో తిరిగి కిడ్నీ సమస్య తీవ్రత, లక్ష సంతకాల సేకరణ ముఖ్య ఉద్దేశ ప్రజలకు వివరించి వారి వద్ద నుంచి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో జనసేన మత్స్యకార వికాస విభాగ రాష్ట్ర కార్యదర్శి నాగుల హరి బెహరా, రోకళ్ల భాస్కర్, అంగ సురేష్, దుగాన దివాకర్, రామకృష్ణ, ప్రవీణ్ బెహరా, రాజశేఖర్, ఈశ్వర్ ధనుంజయం, హేమా చలపతి, డి.రాజు, సతీష్, ఇ.రాజు, జగదీష్, నవీన్, చలపతి, బి.ప్రవీణ్, గిరి బెహరా, మురళి, రాజు, దేవ, మోహన్ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ నగర్‌లో 'గడప గడపకు'

టెక్కలి రూరల్ : అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రూపకల్పన చేస్తున్నారని టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి గ్రామ సచివాలయం-1 పరిధిలో ఎన్‌టిఆర్ కాలనీలో 'గడప గడపకుమన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి అనంతరం ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సత్తారు సత్యం, సర్పంచ్ మొర్రి శంఖరావు, ఎంపిపి ప్రతినిధి అట్లా రాహుల్‌కుమార్, ఉపసర్పంచ్ ప్రతినిధి గండి అప్పలరెడ్డి, ఎంపిటిసి ప్రతినిధి యర్ర అనంతయ్య, మొయ్యి శివరాం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కథలు చదవాలి

లావేరు : లావేరు శాఖాగ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని చందమామ కథలు చదివి వినిపించా రు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ కథల చదవడం, చదివి వినిపించడం ఒక కళని, ప్రతి విద్యార్థి కథల చదవడంలో పోటీ మనస్తత్వం ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎ.గడ్డియ్య పాల్గొన్నారు.

యోగాతోనే రోగనిరోధక శక్తి


యోగాసనాలను పరిశీలిస్తున్న శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్
యోగాతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, మనిషి జీవన గమనంలో యోగా భాగం కావాలని టిడిపి నాయకులు, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. నగరంలోని నాగావళి హోటల్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యాన ఆనందోత్సవం ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ నెల 8 నుంచి 13 వరకు ఆనందోత్సవం శిబిరం నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యాన యోగ, ప్రాణాయామం, ధ్యానం, సుదర్శన క్రియ, మరిన్ని ఒత్తిడి నియంత్రణ ప్రక్రియలపై ఈ శిక్షణ అందించారన్నారు. కార్యక్రమంలో యోగా టీచర్, వైద్యులు అమ్మన్నాయుడు, వి.స్వాతి, ఎన్.కల్పన, రేణుక, సురేంద్ర, గోవింద్, సందీప్, రెడ్డి గిరిజాశంకర్, రవిశంకర్, ఆదినారాయణ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలకు స్పందన


బూర్జ : రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి రాజు


ప్రజాశక్తి- బూర్జ
మండలంలోని తోటవాడలో శ్రీకాకుళం పట్టణంలోని సన్‌రైజ్ ఆస్పత్రి ఆధ్వర్యాన ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రాజు 200 మంది రోగులకు బిసి, సుగర్ తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. వర్షాకాలం సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వీధుల్లో, కొబ్బరి డొక్కుల్లో రోజుల తరబడి మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.

తండ్యాంలో...

పొందూరు : మండలంలోని తండ్యాంలో పొందూరు పి.వి.యస్.రామ్మోహన్ ఆస్పత్రి ఆధ్వర్యాన ఆదివారం ఉచిత మెగా వైద్య, దంతవైద్య శిబిరాలను నిర్వహించారు. గ్రామానికి చెందిన 80 మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు నరేష్, షామిని, రోహిత్, స్నేహ పాల్గొన్నారు.


పొందూరు : రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

Advt. Feature



కామ్రేడ్...

ప్రజాశక్తి

పాతిని క్రిష్ణమూర్తి మాస్టర్

80వ జన్మదినోత్సవ ప్రత్యేక అనుబంధం



సోమవారం 14-8-2023 | శ్రీకాకుళం జిల్లా | 8 పేజీలు

చైతన్య శిఖరం క్రిష్ణమూర్తి

- 8 నుంచి 80 ఏళ్ల వరకు పోరాట పంథాయే
- జైలుకెళ్లినా జనాన్ని వీడని తత్వం
- ప్రగతిశీల కార్యకర్తలకు పాతిని క్రిష్ణమూర్తి ఓ స్ఫూర్తి

ఆ బాలునికి ఎనిమిదేళ్ల వయసు. ప్రాపంచిక జ్ఞానం, సమాజ లోతుపాతులు తెలియని ప్రాయం. కానీ, ఎంతో పరిపక్వతతో వ్యవహరించి ప్రజల్లో పనిచేశారు. ఇప్పుడు అతని వయసు 80 ఏళ్లు అయినా వయోభారం వెంటాడుతున్నా, ఏ మాత్రం సడలని పట్టుదల, అంకితభావం ఆయన సొంతం. అతనిలో అణువుణువునా తొణికిసలాడుతున్న చైతన్యం అటువంటిది మరి. ఆయనెవరో కాదు... మామిడిపల్లి ముద్దుబిడ్డ పాతిని క్రిష్ణమూర్తి. జనం కోసం జైలుకు వెళ్లారు. ఆర్థిక ఇబ్బందులున్నా పార్టీ కోరిన మరుక్షణం ఎన్నికల కోసం ఉద్యోగాన్ని త్యజించారు. ఆయన నిత్య చైతన్యం, స్ఫూర్తిదాయక జీవితం నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తోంది.

మిగతా 2లో

చైతన్య శిఖరం క్రిష్ణమూర్తి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

మామిడిపల్లికి చెందిన పాతిని అప్పలస్వామి, మహాలక్ష్మిల రెండో సంతానం పాతిని క్రిష్ణమూర్తి. తండ్రి గ్రామాలు తిరుగుతూ గాజుల వ్యాపారం చేయగా, తల్లి కూరగాయలను అమ్ముతూ మొత్తం ఆరుగురి పిల్లలనూ పెంచారు. క్రిష్ణమూర్తి ప్రాథమిక విద్యాభ్యాసం మామిడిపల్లిలో సాగింది. తర్వాత బారువ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతిలో చేరారు. కుటుంబంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులున్నా, ఏదోవిధంగా పదో తరగతి వరకు నెట్టుకురాగలిగారు. ఎస్ఎస్ఎల్సి (11వ తరగతి) ఫైనల్ పరీక్ష కోసం తోటలోని చెట్టు అమ్మి ఫీజు కట్టి, ఫైనల్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న తండ్రిని, అతని వద్దకు వచ్చిన ఇతర నాయకులను దగ్గరగా పరిశీలించడంతో పాటు ముఖ్య నాయకుడు గానుగుల తరుణాచారితో చనువు పెరగడంతో క్రిష్ణమూర్తికి కమ్యూనిస్టు పార్టీపై మక్కువ పెరిగింది. ఎనిమిదేళ్ల వయసులోనే బాలల సంఘంలో పనిచేయడం మొదలుపెట్టారు.

జైలు జీవితం గడిపినా జనాన్ని వీడలేదు

మందస కొండల్లో పంచాది కృష్ణమూర్తి, నిర్మలమ్మ, సుబ్బారావు పాణిగ్రాహి, తామాడ గణపతి అంకమ్మ తదితరులను అప్పటి ప్రభుత్వం ఎదురుకాల్పుల పేరిట హత్యలు గావించింది. అప్పటికే ఉద్యమంలో ఉన్న కృష్ణమూర్తితో సహ కొద్దిమంది యువకులను ఎన్కౌంటర్ చేస్తారనే ప్రచారం సాగింది. ఉద్యోగరీత్యా క్రిష్ణమూర్తి ఎం.గంగువాడ నుంచి మామిడిపల్లికి కాలినడకన వెళ్తున్న సమయంలో రహస్య క్రామేడ్స్ యాదృచ్ఛికంగా కలుస్తుండేవారు. దీన్ని ఆసరాగా తీసుకుని 1968లో ఎస్ఐ మీర్ మహమ్మద్ క్రిష్ణమూర్తిని అరెస్టు చేశారు. అదే సమయంలో క్రిష్ణమూర్తి తల్లి పాతిని మహాలక్ష్మి మరణించారు. భార్య రోహిణి గర్భవతిగా ఉన్నారు. తండ్రి అప్పలస్వామి వయోభారంతో ఉన్నారు. ఇటువంటి కీలక సమయంలో క్రిష్ణమూర్తి అరెస్టు కావడం అందరినీ ఎంతో కలచివేసింది. మూడు నెలల తర్వాత ఆయన బెయిల్పై విడుదలయ్యారు. జైలు జీవితం గడిపినా జనాన్ని మాత్రం వీడలేదు. వారి వెంట నిలిచి ప్రజా సమస్యలపై పోరాడారు.

క్రియాశీలక కమ్యూనిస్టు కార్యకర్తగా...

జైలు జీవితం అనంతరం పాతిని క్రిష్ణమూర్తి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేశారు. మామిడిపల్లిలో ఉన్న పరిచయాల దృష్ట్యా సిపిఎం కార్యకర్తగా కొల్లి సత్యనారాయణను ఉద్యమ పునఃనిర్మాణం కోసం ఆ గ్రామానికి పార్టీ పంపింది. క్రిష్ణమూర్తిని నాయకునిగా ఎంపిక చేయడం ద్వారా మామిడిపల్లి ఉద్యమాన్ని చారిత్రాత్మకం చేశారు. సోంపేట డివిజన్లో అనేక గ్రామాల్లో పార్టీ నిర్మాణం చేసే క్రమంలో క్రిష్ణమూర్తి చాలా నిర్మాణాత్మక పాత్ర పోషించారు. క్రిష్ణమూర్తి తన కుటుంబాన్ని ఉద్యమంలో మమేకం చేసి వారిని పనిలో పెట్టి ప్రోత్సహించడం వల్ల గ్రామంలో కుటుంబాల వారీగా ప్రజాసంఘాల్లో, పార్టీ కార్యక్రమాల్లోనూ తప్పనిసరిగా పాల్గొనేవారు. ఉద్యోగరీత్యా క్రిష్ణమూర్తి కుమారులు నరేంద్రవర్మ, రవివర్మ గ్రామానికి దూరంగా ఉన్నా, వారి నివాస ప్రాంతాల్లోనూ పార్టీతో నిరంతర ప్రత్యక్ష సంబంధాలు కొనసాగిస్తూనే ఉన్నారు.

ప్రజాశక్తి విస్తరణలో కీలకపాత్ర

ప్రజాశక్తి పత్రిక విస్తరణలోనూ క్రిష్ణమూర్తి కీలకపాత్ర పోషించారు. 80వ దశకంలో పత్రిక విజయవాడ నుంచి పలాస రైల్వేస్టేషన్కు రైలులో వచ్చేది. అక్కడ్నుంచి పత్రికను మామిడిపల్లికి తెప్పించి పంపిణీ చేయించేవారు. పొలవలస, బారువ, హరిపురం, సోంపేట, బూరగాం గ్రామాల్లోనూ పత్రిక క్యాంపెయిన్ నిర్వహించి పత్రిక విస్తరణకు కృషి చేశారు. ఆయన 80 ఏళ్ల వయసులోనూ ప్రజాశక్తి విస్తరణకు, అభివృద్ధికి కృషి చేస్తూనే ఉన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమంలో బాధ్యతగా...

పాతిని క్రిష్ణమూర్తి 1967లో ట్రైనీ ఉపాధ్యాయునిగా నియమితులైన తర్వాత తొలుత ఎపిటిఎఫ్లో కీలకపాత్ర పోషించేవారు. జిల్లాలో 1982లో ఉపాధ్యాయ రంగంలో పార్టీ కృషి ప్రారంభించింది. బొడ్డేపల్లి మోహనరావు కార్యదర్శిగా యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా శాఖ ఏర్పాటైంది. మందస నుంచి ఇచ్ఛాపురం వరకు పాతిని క్రిష్ణమూర్తి ఎర్ర విశ్వనాథం, కొల్లి సరోజనమ్మ యుటిఎఫ్ నిర్మాణ బాధ్యతలు తీసుకున్నారు. ఉపాధ్యాయ సమస్యలపై మోహనరావు, క్రిష్ణమూర్తి నికరమైన పోరాటాలు చేస్తూ సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేశారు.

సారా వ్యతిరేక ఉద్యమంలో సహధర్మచారిణి

రాష్ట్రవ్యాప్తంగా సారా వ్యతిరేక ఉద్యమం తీవ్రంగా నడుస్తున్న కాలంలో జిల్లాలోనూ మహిళా సంఘం శాఖ ఉధృతంగా పోరు సాగించింది. ఈ నేపథ్యంలోనే మామిడిపల్లిలోనూ సారా వ్యతిరేక ఉద్యమానికి నాంది పలికింది. ఈ పోరాటంలో మహిళా సంఘం కార్యదర్శిగా ఉన్న క్రిష్ణమూర్తి సహధర్మచారిణి పాతిని రోహిణమ్మతో పాటు గ్రామానికి చెందిన అనేక మంది మహిళలు కీలక పాత్ర పోషించారు. గ్రామంలో ప్రతి మహిళను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడం ద్వారా గ్రామంలో మద్యం షాపు పెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఐక్యంగా నిలువరించగలిగారు. సారా వ్యతిరేక ఉద్యమ తీవ్రతకు మామిడిపల్లిలో సారా అమ్మకాలు పూర్తిగా నిషేధించగలిగారు. ఆమె చురుగ్గా పనిచేస్తున్న క్రమంలోనే గుండెపోటుతో నవంబర్ 12, 2018లో మరణించారు.

పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా...

పార్టీకి ఉన్న ప్రతిష్టను పునాదిగా చేసుకుని 1999 సాధారణ ఎన్నికల్లో సోంపేట నియోజకవర్గానికి క్రిష్ణమూర్తిని పోటీలో నిలపాలని సిపిఎం భావించింది. ఆ సమయంలో ఇంకా ఆయన ఉపాధ్యాయ వృత్తిలోనే ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఉద్యోగానికి రాజీనామా చేయాలి. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడం, పిల్లలు ఉన్నత చదువులు అభ్యసిస్తుండడంతో కుటుంబంతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. పార్టీ నాయకులు చౌదరి తేజేశ్వరరావు, కొల్లి సత్యనారాయణ మాట్లాడి ఎన్నికల్లో పోటీ చేయాలని కోరడంతో మారుమాట్లాడకుండా ఉద్యోగానికి రాజీనామా చేశారు. కాంగ్రెస్, టిడిపిలను ధీటుగా ఎదుర్కొని తొమ్మిది వేలకు పైగా ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. ఓటమి తర్వాత 2000లో జరిగిన మామిడిపల్లి పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో సర్పంచ్గా విజయం సాధించారు.

పంచాయతీ ఎన్నికల్లో చరిత్ర సృష్టించిన మామిడిపల్లి

ప్రజాశక్తి - సోంపేట

పంచాయతీ ఎన్నికల్లో మామిడిపల్లి చరిత్ర సృష్టించింది. 1955లో పంచాయతీ ఎన్నికలు జరిగిన నాటి నుంచి 2012 వరకు జరిగిన ఎన్నికల్లో సుమారు 56 ఏళ్ల పంచాయతీ సర్పంచ్లు సిపిఎం బలపరిచిన అభ్యర్థులు గెలుపొందడం విశేషం. సుమారు ఆరు దశాబ్దాలు సిపిఎం గ్రామాన్ని ఐకమత్యంగా, ప్రగతిశీల ఉద్యమంలో నిలబెట్టుకుంది. ఎనిమిది మంది అభ్యర్థులను వరుసగా 11సార్లు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్లుగా గెలిపించుకుంది. ఇంకో గొప్ప విశేషం ఏమిటంటే సుదీర్ఘకాలం పంచాయతీ సర్పంచ్లుగా సిపిఎం అభ్యర్థులు ఉన్నా అవినీతి, అధికార దుర్వినియోగం వంటి దుర్లక్షణాలకు దూరంగా నీతివంతమైన పాలనని అందించింది.

ఈరోజు పంచాయతీ ఎన్నికలు అంటే రూ.లక్షలు ఖర్చు చేయాల్సిన వ్యవహారంగా తయారైంది. సామాన్యుడు పంచాయతీ సర్పంచ్గా పోటీ చేయాలంటే, ఆర్థిక స్థోమత ఉండాలి. ఇలా ఎన్నికల్లో డబ్బు పాత్రను ప్రోత్సహించడమంటే ఎన్నికల బరి నుంచి సామాన్యులను క్రమేపీ దూరం చేయడమే అవుతుంది. అంతేకాదు గ్రామ సీమలోని పంచాయతీ స్థాయిలో రాజకీయాలు, సామాజిక సేవ వంటి ప్రజాస్వామ్యక దక్పథం నుంచి తప్పుకుని పూర్తిగా వ్యాపారతత్వాన్ని ప్రోత్సహిస్తాయి. ఈ రోజున్న పరిస్థితికి భిన్నంగా, ఆ రోజుల్లో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల నిర్వహణ ఖర్చులను ప్రజలే భరించేవారు. అందుకే పాలన ప్రజారంజకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రగతిశీలంగా ఉండేవి.

ఒకప్పుడు రైతుసంఘం, ఉద్దాన ప్రాంతంలో జీడి, కొబ్బరి తోటలను సాగు చేస్తున్న రైతాంగంపైన ఆ ప్రాంత వ్యవసాయ కూలీలపైన సాగుతున్న వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసింది. షావుకార్లు, రైతులకు అప్పులు ఇచ్చినప్పుడు బస్తా జీడిపిక్కల ధర 70 నుంచి 80 రూపాయల మధ్యలో నిర్ణయించేవారు. అర బస్తాకు అప్పు వాడితే రూ.30 నుంచి రూ.35 వరకు నిర్ణయించేవారు. అప్పులు ఇచ్చే నాటికి బస్తా ధర మాత్రం రూ.120 వరకు ఉండేది. అప్పు తీసుకున్న రైతు, తనకు పండే పిక్కలన్నీ అప్పు ఇచ్చిన షావుకారికే ఇవ్వాలి. దీన్ని మగతా పద్ధతి అంటారు. షావుకారి డబ్బులు మాత్రం వీలు చిక్కినప్పుడు ఇస్తారు. ఈ విధమైన ఒప్పందంతో షావుకారు అప్పులు ఇచ్చేవాడు. రైతుల నుంచి కొనుగోలు చేసినప్పుడు కూడా ఒక కొలత, రైతులకు అమ్మేటప్పుడు మరో కొలత షావుకారు చేస్తుంటాడు. ఈ విధమైన దోపిడీ పద్ధతుల వల్ల వేలాది రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి అసలు, వడ్డీ తీర్చలేక ఉన్న ఆస్తులు పోగొట్టుకునేవారు.



సిపిఎం బలపరిచిన సర్పంచ్‌లు

1.గానుగుల తరుణాచారి (2సార్లు)
2.మజ్జి తులసీదాస్
3.మజ్జి నారాయణరావు
4.డొక్కరి కేశవరావు (2సార్లు)
5.సంగారు దేశయ్య
6.షాహుకారి దివాకర్
7.జుత్తు సింహాచలం
8.పాతిని డిల్లమ్మ
9.పాతిని క్రిష్ణమూర్తి (2సార్లు)

ఈ నేపథ్యంలో సక్రమమైన తూనికల కోసం, అక్రమ వడ్డీ రద్దు చేయాలని, గ్రామగ్రామాన రైతుసంఘాలు, కూలీ సంఘాలు, యువజన సంఘాలు ప్రచారం చేస్తూ పోరాటం చేశాయి. 1965-66 సంవత్సరంలో దేశవ్యాప్తంగా అతివృష్టి, అనావృష్టి వల్ల కరువు వచ్చి ఆహార కొరత ఏర్పడింది. ఇలాంటి దయనీయ పరిస్థితుల్లోనూ రెవెన్యూ యంత్రాంగం శిస్తులు బలవంతాన వసూలు చేసేది. ఈ బలవంతపు శిస్తు వసూలు చేయరాదని, కరువు సహాయక చర్యలు వెంటనే తీసుకోవాలని, రైతులకు విత్తనాలు, అప్పులు ఇవ్వాలన్న డిమాండ్లతో రైతుసంఘం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామంలోని ప్రతి కుటుంబం ఆర్థిక, రాజకీయ, సామాజిక, అంశాల్లో జోక్యం చేసుకొని, ఆనాటి కాలంలో రైతుసంఘం విప్లవాత్మకమైన పాత్ర పోషించింది. రైతు సంఘం కేవలం ఆర్థిక సమస్యల మీద కాకుండా, వారి దైనందిన సమస్యలపైనా పనిచేసింది.

కుటుంబంలో గానీ, కుటుంబాల మధ్య గానీ తగాదాలు వచ్చినప్పుడు పోలీస్‌స్టేషన్‌లో కాకుండా రైతుసంఘం ఆధ్వర్యంలోనే తగువులు పరిష్కారమయ్యేవి. రైతుల ఉత్పత్తులు షావుకారులకు అమ్మే సందర్భంలో షావుకారు తూకం వేసే కాటాలనూ రైతుసంఘం ప్రత్యేకంగా నిర్వహించింది. తప్పుడు తూనికలతో రైతులను మోసం చేయకుండా రైతు సంఘమే దగ్గరుండి తూనికలు వేయించేది. గ్రామంలో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు కూడా రైతు సంఘం ఆ భూమిని కొలిపించి, రిజిస్ట్రేషన్ చేయించడం వంటి కార్యక్రమాలు నిర్వహించేది. ఒక్కమాటలో చెప్పాలంటే గ్రామ జీవితంలో రైతుసంఘం ప్రత్యక్ష జోక్యం చేసుకునేది. రైతుసంఘాన్ని రైతులు అక్కున చేర్చుకొని, సిపిఎంను బలపరిచేవారు. అందుకే రైతు సంఘాన్ని పార్టీ వర్గ సంఘంగా గుర్తించింది.

1967లో పార్టీ చీలికల తర్వాత జిల్లావ్యాప్తంగా ఉద్యమం ధ్వంసమైనా మామిడిపల్లి నక్సలైట్ పంథాకు దూరంగా ఉండడం వల్ల ఉద్యమ వారసత్వాన్ని కాపాడుకోగలిగింది. కామ్రేడ్ బెండి తులసీదాస్ గారి కృషితో జిల్లా ఉద్యమ పునఃనిర్మాణం తర్వాత జిల్లా కేంద్రం నుంచి వచ్చిన కామ్రేడ్ కొల్లి సత్యనారాయణ, క్రిష్ణమూర్తిని సిపిఎం పంథాలో సైద్ధాంతీకరించి, మామిడిపల్లి రైతాంగ ఉద్యమానికి పూర్వ వైభవం తీసుకొచ్చారు. బహుళ వర్గ సంఘాలైన మహిళా సంఘం, యువజన సంఘం, డివైఎఫ్ఐ ద్వారా యువకులను ఆకట్టుకునే విధంగా చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించేవారు. ఈ విధంగా గ్రామంలో ప్రజాసంఘాల నిర్మాణం ద్వారా ప్రజలందరినీ ఒక యూనిట్‌గా సైద్ధాంతీకరించి ఐక్యం చేయడమైంది. తద్వారా ప్రగతిశీల ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారు. ప్రస్తుతం మామిడిపల్లి చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న పార్టీ సభ్యులందరూ ఒకప్పుడు డివైఎఫ్ఐలో నుంచి వచ్చిన వారే. అంటే ఆ రోజుల్లో యువజన సంఘం పార్టీ కన్నా బలంగా ఉండేది.

కొద్దిపాటి రాజకీయ చైతన్యం ఉన్న వాళ్లు డివైఎఫ్ఐని రాజకీయ పార్టీ అనుకునేవాళ్లు. ఆనాటి కాలంలో జిల్లా కేంద్రం నుంచి ప్రగతిశీల ఉద్యమ బాధ్యుడిగా వచ్చిన వాళ్లు దిగువున పనిచేసే కార్యకర్తను అన్నిరకాలుగా అభివృద్ధి చేసి స్వతంత్ర పని విధానాన్ని ప్రోత్సహించేవారు. కామ్రేడ్ గానుగుల తరుణాచారి 1985లో మరణించిన తర్వాత ఆయన రాజకీయ లక్ష్యాన్ని, పాతిని క్రిష్ణమూర్తి ముందుకు తీసుకెళ్లగలిగారు. పాతిని క్రిష్ణమూర్తి చదువుకునే దశ నుంచి గానుగుల తరుణాచారి ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి చేశారు. ఆయన కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరునిగా అభివృద్ధి చెందింది తరుణాచారి ఒడిలోనే. పాతిని క్రిష్ణమూర్తి ఉపాధ్యాయ శిక్షణ కోసం వమరవెల్లి వెళ్లినప్పుడు కొల్లి సత్యనారాయణ నెలకు కావాల్సిన డబ్బులు పంపిస్తానని ధైర్యం చెప్పి పంపించారు. తర్వాత ప్రభుత్వం నుంచి రూ.30 స్కాలర్‌షిప్ మంజూరు చేయడంతో, ఆర్థికంగా ఎవరిపైనా ఆధారపడకుండా ఉపాధ్యాయ శిక్షణను పూర్తి చేశారు. ఇలా పార్టీ శ్రేణులన్నీ కార్యకర్త దైనందిన జీవితంలో విడదీయలేని అనుబంధాన్ని అందిపుచ్చుకోవడంతో క్రిష్ణమూర్తి పార్టీ నాయకత్వంపై అచంచలమైన విశ్వాసాన్ని నింపుకున్నాడు. ప్రగతి నిరోధకశక్తులు కుట్ర చేసి పాతిని క్రిష్ణమూర్తిని ఎన్‌కౌంటర్ చేయాలని ప్రయత్నం చేసినప్పుడు గ్రామస్తులందరూ మజ్జి తులసీదాస్ ఇంటిని చుట్టుముట్టి ఆందోళన చేసి క్రిష్ణమూర్తి, రామ్ బుడ్డి, గంగారావు తదితర కామ్రేడ్ల ప్రాణాలను కాపాడుకున్నారు. పాతిని క్రిష్ణమూర్తి జీవితం మొత్తం అటు పార్టీతో, ఇటు మామిడిపల్లి ప్రజానీకంతో మమేకమై ఉండడంతో మామిడిపల్లి ప్రజా ఉద్యమంలో ఆయన పాత్ర విడదీయలేనంతగా కలిసిపోయింది. ఈ పరిణామంతో రెండు దశాబ్దాల నుంచి సాగుతూ వస్తున్న ఉద్యమాన్ని, మరో నాలుగు దశాబ్దాలు కొనసాగింది.

గ్రామాన్ని ఐక్యంగా నిలబెట్టడం కోసం ఒకవైపు ప్రజాసంఘాల నిర్మాణం, మరోవైపు గ్రామంలోని వైద్య, విద్య, రోడ్లు, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం దళిత సమస్యలపై కొత్తపల్లి పున్నయ్య కమిషన్ రాక ముందే అంటరానితనం మీద పోరాటం చేసి ఆ విష జాడ్యాన్ని రూపుమాపడం, 90 శాతం మంది ఉన్న పల్లి సామాజిక తరగతిలో బాల్య వివాహాలను నిరోధించడం, ఆడపిల్లలని చదువు కోసం ప్రోత్సహించడం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను సైద్ధాంతికంగా అభివృద్ధి చేయడం వంటి అనేక విప్లవాత్మకమైన సంస్కరణలను ఒక ఉద్యమంలా చేశారు. కామ్రేడ్ తరుణాచారి విప్లవ నిబద్ధత, కొల్లి సత్యనారాయణ సైద్ధాంతిక ఆచరణను తనలో నిర్విష్టం చేసుకుని పాతిని క్రిష్ణమూర్తి శ్రీకాకుళ విప్లవోద్యమ చరిత్రలో మామిడిపల్లిని మహోన్నత శిఖరంలో నిలిపారు.

కమ్యూనిస్టు విలువలకు ప్రతిబింబం

కమ్యూనిస్టు విలువలకు ప్రతిబింబం కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి మాస్టర్. క్రిష్ణమూర్తి, రోహిణమ్మను తొలిసారిగా మామిడిపల్లిలో నిర్వహించిన క్లాసుల్లో చూశాం. పార్టీ ఆదేశం మేరకు ఆయన ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి సిపిఎం తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసేటప్పుడు జిల్లా కేంద్రం నుంచి మేమందరం మందస ప్రాంతంలో పనిచేశాం. క్రిష్ణమూర్తి మామిడిపల్లితో పాటు ఆ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారు. బావి దగ్గర నీళ్లు తెచ్చుకోవడం నుంచి సహపంక్తి భోజనాల వరకు వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించారు. నిర్బంధకాలంలో మూడు నెలల పాటు జైలు జీవితం గడిపారు. ఇంటికి వచ్చిన పార్టీ కార్యకర్తలకు క్రిష్ణమూర్తి మాస్టారు, రోహిణమ్మ ఎంతగానో ఆదరించేవారు. మామిడిపల్లి సర్పంచ్‌గా సుదీర్ఘకాలం పనిచేసి గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. గ్రామంలో ప్రజలకు ప్రాథమిక వైద్యం చేసి ప్రజల మన్ననలు పొందారు. కమ్యూనిస్టు విలువలను పాటిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్నారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయం.




- డి.గోవిందరావు
సిపిఎం జిల్లా కార్యదర్శి

సమాజ సేవకులు



స్వార్థం పరమార్థం కాదు, సమాజం కోసం సేవ చేయాలని స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి మాస్టారు. తొలితరం కమ్యూనిస్టులు గానుగల తరుణాచారి, మార్పు పద్మనాభం, బెందాళం గవరయ్యల తర్వాత కమ్యూనిస్టులు అనే పదానికి ఈ ప్రాంతంలో పర్యాయ పదంగా మారారు. ప్రజా ఉద్యమాల్లో ఇప్పటికీ నవ యువకుడిగా తనదైన ముద్ర వేస్తున్నారు. మరెన్నో జన్మదినాలు, ప్రజాసేవలో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. **- దుంపల కృష్ణారావు, కృష్ణవేణి దంపతులు**

క్రిష్ణమూర్తి బాటలోనే...



మామిడిపల్లి గ్రామం అంటే టక్కున గుర్తు వచ్చేది కామ్రేడ్ పాతిన క్రిష్ణమూర్తి మాస్టారు. మామిడిపల్లి అంటే క్రిష్ణమూర్తి మాస్టారే అన్నంతలా గ్రామంతో విడదీయ రాని, విడదీయ లేని వ్యక్తిగా నిలిచారు. అందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా ఆదరించి, వారి అభివృద్ధికి కృషి చేయడం మాస్టారి గొప్పతనం. చిన్నప్పటి నుంచి ఆయన చూపిన బాటలో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములమయ్యాం. పార్టీలకతీతంగా అధికారంలో ఎవరున్నా, గ్రామ సమస్యలే అజెండాగా నేటికీ పనిచేస్తున్న క్రిష్ణమూర్తి మాస్టారి సేవలో అందరికీ ఆదర్శనీయం. ఆయన మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని కోరుకుంటున్నాం. **- ఆర్.కోదండ కృష్ణ**

ఆయనే స్ఫూర్తి

కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి మాస్టారు చూసే మేమంతా కష్టపడి ఉన్నత స్థితులకు చేరుకున్నాం. చిన్నప్పుడు ఆయన దగ్గర చదువుకొని ఆయన భావాలను, ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ఈరోజు ఉన్నత స్థితికి చేరాం. మాస్టారు విద్యార్థుల భవిష్యత్‌లకే కాకుండా కార్మిక, కర్షకులకు సైతం మంచి బాటలు వేశారు. వృత్తి ధర్మం పాటిస్తూనే ఉద్యమాలకు ఊపిరి పోశారు. సమాజసేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ యువతను సైతం భాగస్వాములను చేశారు. అప్పుడు మాస్టారు దగ్గర చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థితిలో ఉన్నారంటే ఆయన ప్రభావం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నేటికీ మామిడిపల్లి గ్రామం అంటే కృష్ణమూర్తి మాస్టారే అన్నంతగా ఆయన పేరు నిలిచిపోయింది. తన శిష్యులు వృద్ధిలోకి వచ్చారని తెలిస్తే క్రిష్ణమూర్తి సంతోషించేవారు. వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. ఉద్దానంలో విద్యాకాంతులు విరబూసేందుకు శ్రమిస్తూనే ఉన్నారు. టీచర్ కాదు... మా నాయకుడు అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాను. ఆయన శిష్యరికంలో వెలుగులోకి వచ్చిన వేలాది మంది విద్యార్థుల్లో నేనొక్కణ్ణి అని చెప్పుకోవడానికి సంతోష పడుతున్నాను. 80 ఏళ్ల జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు.



- దుమ్ము నేతాజీ, సీనియర్ జర్నలిస్టు

పోరాటాల స్ఫూర్తి క్రిష్ణమూర్తి



కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి మాస్టారు 80వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. క్రిష్ణమూర్తి మాస్టర్‌తో 35 ఏళ్లుగా నాకు పరిచయం ఉంది. నేను యువజన సంఘంలో ఉన్నప్పుడు అనేకసార్లు ఆ గ్రామం వెళ్లి కార్యక్రమాల్లో పాల్గొనే వాడిని. సోంపేట మండలం మామిడిపల్లిలో కామ్రేడ్ గానుగుల తరుణాచారి ప్రారంభించిన రైతు సంఘం ఆధ్వర్యాన క్రిష్ణమూర్తి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆ గ్రామ సర్పంచ్‌గా ఆయన పనిచేసే కాలంలో పంచాయతీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించేవారు. ఆయన ఉపాధ్యాయునిగా ఎంతోమంది విద్యార్థుల్లో అభ్యుదయ భావాలు పెంపొందించి ఆదర్శవంతులుగా తీర్చిదిద్దారు. అటు ఉద్యోగంలోనూ, మరోవైపు ఉద్యమాల్లోనూ ఎంతో బాధ్యతాయుతమైన కృషి చేశారు. యువకులు సమాజ సేవలో ముందుండాలని, రాజకీయాల్లోకి రావాలని ప్రోత్సహించేవారు. ముఖ్యంగా హరిపురంలో జీడి, కొబ్బరి రైతులను సమీకరించి గిట్టుబాటు ధరలు కావాలని సదస్సు నిర్వహించి రైతులను కూడగట్టారు. అనేక గ్రామాల్లో పర్యటించి రైతులు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆందోళన, పోరాటాలు నిర్వహించేవారు. తుపాన్లు వచ్చి ఉద్దానంలో జీడి, కొబ్బరి తదితర ఉద్యానవన పంటలు తీవ్రస్థాయిలో నష్టపోయినప్పుడు ఆ గ్రామాల్లో పర్యటించి నష్టపరిహారం కోసం పోరాడారు. ఆయన జీవితం పోరాటాలు మరి ఎంతో మందికి ఆద ర్శం కావాలని ఎపి రైతు సంఘం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తుంది. **- కోనారి మోహనరావు,**

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి

ఎంతచెప్పినా తక్కువే..



మామిడిపల్లి గ్రామావృద్ధికి క్రిష్ణమూర్తి మాస్టారు చేసిన సేవలు గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. తరతన బేధాలు లేకుండా అందరినీ ఒకటిగానే భావించి కలుపుకుపోయిన ఉన్నతమైన వ్యక్తిత్వం ఆయన సొంతం. ప్రస్తుతం ఆయన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే అందుకు మాస్టర్ జీవితం వారిపై చూపిన ప్రభావమే అని చెప్పొచ్చు. ఉపాధ్యాయుని గానే కాకుండా సంఘసంస్కర్తగా సైతం చిరకాలం గుర్తుంచుకునే వ్యక్తి క్రిష్ణమూర్తి మాస్టారు.

- తిమ్మల రమేష్

విప్లవాభినందనలు



నేను రాజమండ్రి నుంచి ఉద్యోగ నిమిత్తం శ్రీకాకుళం వచ్చిన తర్వాత, ఉద్యోగాన్ని వదిలి సిపిఎం పార్టీ కార్యకర్తగా పనిచేసిన సందర్భంలో కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తితో పరిచయం నాకు ఎన్నో అనుభూతులను మిగిల్చింది. 1967 చీలికల తర్వాత నేను జైలు నుంచి వచ్చి సిపిఎంలో తిరిగి పనిచేసిన తరుణంలో, సిపిఎం పార్టీ పునర్మాణంలో భాగంగా నేను మామిడిపల్లిలో క్రిష్ణమూర్తిని కలిశాను. మా ఇద్దరి మధ్య జరిగిన అనేక సైద్ధాంతిక చర్చలనంతరం క్రిష్ణమూర్తి సిపిఎం పార్టీలోకి వచ్చి సోంపేట తాలూకా ప్రజా ఉద్యమాన్ని, కమ్యూనిస్టు పార్టీ వైభవాన్ని పున్నప్రతిష్ట చేశారు. భూరగాం, పాలవలస, మామిడిపల్లిలో ఈ మూడు పంచాయతీల్లో గ్రామ సర్పంచ్‌లను, మండల ప్రాదేశిక సభ్యులను, పార్టీ గెలుచుకోవడంలో క్రిష్ణమూర్తి పాత్ర అత్యంత కీలకమైనది. జిల్లా కమిటీ సభ్యుడిగా, డివిజన్ కమిటీ కార్యకర్తగా, మామిడిపల్లిశాఖ కార్యదర్శిగా, కార్యకర్తగా క్రిష్ణమూర్తి బాధ్యతలు మారాయి తప్ప తన పని విధానంలో అప్పటికి ఎప్పటికీ ఏం మార్పులేదు. ఉద్యమ జీవితంలో ఎన్నో అనుభవాలు, ఎన్నోన్నో ఫలితాలు. వాటి సారాన్ని వడబోసి నేటి తరానికి అందించడం కూడా ఒక చారిత్రక కర్తవ్యమే. క్రిష్ణమూర్తి 80 ఏళ్లలో అడుగుపెడుతున్న సందర్భంలో నా స్నేహపూర్వక అభినందనలు.

- కొల్లి సత్యనారాయణ,
సిపిఎం సీనియర్ నాయకులు

కృషి, స్ఫూర్తి... క్రిష్ణమూర్తి



కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి ఉద్దానంలోని మామిడిపల్లి గ్రామానికి ప్రత్యేకమైన కీర్తి తెచ్చారు. నీతి, నిజాయితీ, నిబద్ధతకు మారుపేరు అతను. క్రిష్ణమూర్తి ఎపిటిఎఫ్ నుంచి యుటిఎఫ్‌కు వచ్చిన తరువాత, జిల్లాలో ఆయన చేసిన ఈనాటి నూతన తరానికి స్ఫూర్తిని పంచుతోంది. కామ్రేడ్ మార్పు బాలకృష్ణ వంటి ఉపాధ్యాయోద్యమ దిగ్గజాన్ని వదిలి, యుటిఎఫ్ కార్యకర్తగా, మనస్ఫూర్తిగా, ఉద్యమ నిర్మాణం చేశారు. ఉద్యోగాన్ని వదిలి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని పార్టీ ఆదేశించిన క్షణం ఉద్యోగం ఆయనకు తృణ ప్రాయంగా కనిపించింది. వెంటనే రాజీనామా చేశారు. మామిడిపల్లి పంచాయతీకి రెండుసార్లు సర్పంచ్‌గా ఎన్నికై సేవలు అందించారు. అతని జీవితంలో ప్రజలు, ఉపాధ్యాయులు, ప్రగతిశీల ఉద్యమం, పెనవేసుకుపోయింది.

- బొడ్డేపల్లి మోహనరావు,
యుటిఎఫ్ పూర్వ జిల్లా అధ్యక్షులు

త్యాగానికి నిలువెత్తు నిదర్శనం



త్యాగాలు కొందరే చేస్తారు అనే సూక్తికి నిలువెత్తు నిదర్శనం పాతిని క్రిష్ణమూర్తి మాస్టారు. గ్రామంలో అస్పృశ్యత అనే మాటకు తావు లేకుండా, అన్ని తరగతుల వారిని కలుపుకుంటూ గ్రామాభివృకి కృషి చేశారు. ఆయన స్ఫూర్తిగా చాలామంది సమాజ సేవలో భాగస్వాములయ్యారు. అందరిలో చైతన్యం నింపతో ముందుకు సాగుతున్న క్రిష్ణమూర్తి మాస్టారు మరెన్నో వసంతాలు పూర్తి చేసుకోవాలని కోరుకుంటున్నాను.

- తాళ్లభద్ర రామారావు, హైమావతి

ప్రాణ మిత్రునికి అభినందనలు



పోరు చేసినంత పోయినదేం లేదు
శృంఖలాలు తప్ప, శంక లేని
దుముకు ఉద్యమాన దోపిడీ దునుమాడ
విశ్వనాత మాట విరుల మాట
ఎనుబదేళ్ల అశీతిని ఎరువు నింపి
పూర్తి చేసిన సమయాన స్ఫూర్తి మీర
అందుకో మిత్రమా ! అభినందనములు
ఇంపు మీరగా రోహిణి, కామ్రేడ్ క్రిష్ణమూర్తి

ఈ నమ్మకాన్ని ప్రోది చేసుకుని, నిరంతర ఉద్యమజీవి 80 ఏళ్లలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఇవే నా జన్మదిన శుభాకాంక్షలు. **- ఎర్ర విశ్వనాథం**

మామిడిపల్లి అభివృద్ధికి కలిసి పనిచేశాం



మామిడిపల్లి గ్రామ అభివృద్ధికి తొలి నుంచే ఇద్దరం కలిసి పని చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో అన్నదమ్ములకు పర్యాయపదంగా ఉండే మొకర అని పిలిపించుకుంటూ ఇప్పటివరకు కలిసే అటు ఉద్యమాల్లోనూ, ఇటు అభివృద్ధి లోను కలిసి పనిచేశాం. వృత్తి రీత్యా కామ్రేడ్ క్రిష్ణమూర్తి ఉపాధ్యాయుడైనప్పటికీ, విధుల నుంచి రాగానే కుటుంబం గురించి కాకుండా గ్రామాభివృద్ధి గురించే ఆలోచించే ఉన్నతమైన వ్యక్తి ఆయన. చైతన్యం లేకుండా ఉన్న నాటి రైతుల్లో చైతన్యం నింపి ఉద్యమాల్లో వారిని భాగస్వాములను చేసిన ఘనత క్రిష్ణమూర్తి మాస్టారికి దక్కుతుంది. ఆయన జీవితమే నేటి తరానికి ఆదర్శం. **- సాహుకారి దివాకరరావు**

ప్రజా ఉద్యమాలకు చిరునామా



జిల్లాలో ప్రజా ఉద్యమాలకు చిరునామాగా కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి మాస్టారు నిలిచారు. ప్రజల కోసం, రైతు, కార్మిక, కర్షకుల హక్కుల కోసం జైలు జీవితాన్ని సైతం అనుభవించిన మహోన్నత వ్యక్తి. 80 ఏళ్ల వయసులోనూ ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించడం ప్రజలపై ఆయనకున్న మమకారాన్ని తెలియజేస్తుంది. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే ఏ పాలకవర్గాన్నైనా ప్రశ్నించే ధైర్యం ఉన్న వ్యక్తి. మామిడిపల్లి గ్రామానికి ఉద్యమాల్లో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించడంలో క్రిష్ణమూర్తి పాత్ర ఎంతో ఉంది. ఆయన సమకాలికులుగా ఉద్యమాల్లో భాగస్వాములయ్యారు.

- సంగారు లక్ష్మీనారాయణ

మాస్టారే మా స్ఫూర్తి



నిరంతరం ప్రజల కోసం ప్రజల మధ్య బతకడం కామ్రేడ్ క్రిష్ణమూర్తి మాస్టారు చూసి మేమంతా నేర్చుకున్నాం. కమ్యూనిస్టుగా బతకడంలో ఎంత గొప్పదనం ఉందో మాస్టారు జీవితమే నిదర్శనం. ఆయన అడుగుజాడల్లోనే మేమంతా గ్రామాభ్యుదయం కోసం శ్రమించాం. 1979 నాటికే మామిడిపల్లిలో కమ్యూనిజాన్ని పూర్తిస్థాయిలో వ్యాపింపజేసిన వ్యక్తి క్రిష్ణమూర్తి. ఆయన స్ఫూర్తితో అప్పట్లోనే గ్రంథాలయాలు ఏర్పాటు, రైతు, యువజన సంఘాల ఏర్పాటును చేశాం. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం. **- జుత్తు సింహాచలం**

నేటి తరానికి ఆదర్శం



మనసులో ఎటువంటి కల్మషాలు లేని వ్యక్తి కామ్రేడ్ క్రిష్ణమూర్తి మాస్టారు. పార్టీలతో, వ్యక్తులతో సంబంధం లేకుండా ప్రజల కోసం సేవ చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. సర్పంచ్‌గా గ్రామాభివృద్ధిలో మాస్టారు సలహాలు, సూచనలు తీసుకుంటూనే ముందుకెళ్తున్నాం. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం పొందిన వ్యక్తి. ఆయన ప్రజలకు చేసిన, చేస్తున్న సేవలు నేటి తరానికి ఆదర్శనీయం. **- పాతిని శేషగిరిరావు**

ప్రజా సేవకు పర్యాయపదం




ప్రజా సేవకు పర్యాయపదంగా కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి మాస్టారు నిలుస్తారు. ఏ స్థితిలో ఉన్నా, ఎక్కడ ఉన్నా ప్రజల సమస్య అంటే ఆయన ముందుంటారు. ప్రజా ఉద్యమాల్లో క్రిష్ణమూర్తి మాస్టారుది ప్రత్యేక స్థానం. ఆయన ప్రజలకు, సమాజానికి చేస్తున్న కృషి అందరికీ ఆదర్శనీయం. రైతాంగ సమస్యలపై మాస్టారు దృక్పథం ఎంతోమందికి దిక్సూచి లాంటిది. **- రాంబుడ్డి గణపతి**

మాస్టారు జీవితం ఆదర్శప్రాయం



కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి మాస్టర్ జీవితం ఆదర్శనీయం. రైతు ఉద్యమంలోనూ, ఉపాధ్యాయుల హక్కుల పోరాటంలోనూ ఆయన పాత్ర ఎంతో కీలకం. విద్యార్థుల భవిష్యత్ కోసమే కాకుండా ప్రజల యోగక్షేమాల కోసం ఎక్కువగా శ్రమించిన వ్యక్తి ఆయన. అధికారంలో ఏ పార్టీ ఉన్న గ్రామ అభివృద్ధి కోసం వెళ్లి పనులు చేయించుకో గల వ్యక్తి ఆయన. **- జుత్తు నీలకంఠం**


కామ్రేడ్ శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు
జన్మదిన శుభాకాంక్షలు
80వ జన్మదిన ప్రత్యేకం


80వ జన్మదిన శుభాకాంక్షలు
మంచి తనానికి ప్రతిరూపం, అనురాగం పంచిపెట్టే మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు నిదర్శనం మా మాస్టర్
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
దుంపల కృష్ణారావు క్రిష్ణవేణి
రిటైర్డ్ టీచర్, బారువ, సోంపేట మండలం



80వ జన్మదిన శుభాకాంక్షలు
మంచి తనానికి ప్రతిరూపం,
అనురాగం పంచిపెట్టే మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు నిదర్శనం
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
బొడ్డేపల్లి మోహనరావు
ఉపాధ్యక్షులు, ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు),
పూర్వ UTF రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాకుళం జిల్లా


80వ జన్మదిన శుభాకాంక్షలు
మంచి తనానికి ప్రతిరూపం,
అనురాగం పంచిపెట్టే మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు నిదర్శనం
మా మాస్టర్
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
గండు కామేశ్వరరావు
రుషికుద్ద, Rtd., VRO, సోంపేట మండలం


జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, మా ఆత్మీయ మిత్రుడు, మంచి తనానికి
మారుపేరయిన మా మాస్టర్
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
కీలు పరశురాముడు, Rtd. HM
కుత్తుమ, కంచిలి మండలం.


జన్మదిన శుభాకాంక్షలు
మంచి తనానికి ప్రతిరూపం, అనురాగం పంచిపెట్టే
మానవత్వం, స్నేహానికి నిలువెత్తు
నిదర్శనం .. మా మామయ్యగారు.. పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు
బొంగు నాగేశ్వరరావు - అరుణకుమారి
కుమారులు: వినయ్ వర్మ - వికాష్ వర్మ
శ్రీ వినయ్ మెడికల్ జనరల్ స్టోర్
మామిడిపల్లి గ్రామం,సోంపేట మండలం


80వ జన్మదిన శుభాకాంక్షలు
Happy birthday
మా ఆత్మీయ మిత్రుడు, మంచి తనానికి
మారుపేరయిన కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి
మాస్టర్ గారికి మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
తాళపద్ర రామారావు
CPM పార్టీ నాయకులు,
మామిడిపల్లి, సోంపేట మం.
హైమవతి
అంగనవాడీ
జిల్లా కోశాధికారి, సోంపేట మం.
కుమారులు: సుధీర్, B.Tech, సురేంద్ర, MCA


80వ జన్మదిన శుభాకాంక్షలు
Happy birthday
మా ఆత్మీయ మిత్రుడు, మంచి తనానికి
మారుపేరయిన కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి
మాస్టర్ గారికి మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కీలు సత్యన్నారాయణ
సీనియర్ YCP నాయకులు, కుత్తుమ, కంచిలి మండలం.


80వ
జన్మదిన
శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
మంచి తనానికి ప్రతిరూపం,
అనురాగం పంచిపెట్టే
మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు
నిదర్శనం
మా మాస్టర్
కామ్రేడ్
పాతిని కృష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
బూర్ల ధర్మారావు
భవన నిర్మాణ కార్మికుల గౌరవ అధ్యక్షులు, మామిడిపల్లి,
అనంతపురం గ్రామం, సోంపేట మండలం.


జన్మదిన
శుభాకాంక్షలు
కామ్రేడ్ శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
మంచి తనానికి ప్రతిరూపం,
అనురాగం పంచిపెట్టే మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు నిదర్శనం
మాస్టర్ కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
మర్రి లోకనాధం
LFL, HM
మామిడిపల్లి
గొర్లె కామరాజు
Gagetted, HM
మామిడిపల్లి
సాహుకారి కోదండరాం
సైన్స్ అసిస్టెంట్,
మామిడిపల్లి
లండ మాధవరావు
టీచర్,
కేంద్రియ విద్యాలయం, విశాఖ
గొరకల నాగేశ్వరరావు
ఇంగ్లీష్ అసిస్టెంట్,
మామిడిపల్లి
లండ రాజారావు
SGT
మామిడిపల్లి
కల్లేపల్లి గోపి
SGT
మామిడిపల్లి
లక్కోజి రవికుమార్
SGT
మామిడిపల్లి
కర్నేన రుద్రయ్య
Maths School Asst
మామిడిపల్లి
గొరకల దొరబాబు
SGT
మామిడిపల్లి
లండ బాబురావు
SGT
మామిడిపల్లి
గేదెల ఈశ్వరరావు
SGT
మామిడిపల్లి
గొరకల సింహాచలం
SGT
మామిడిపల్లి
గేదెల దొరబాబు
SGT
మామిడిపల్లి
పాతిని ప్రసాద్
SGT
మామిడిపల్లి


80వ జన్మదిన శుభాకాంక్షలు
మంచి తనానికి ప్రతిరూపం,
అనురాగం పంచిపెట్టే మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు నిదర్శనం మీరు
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
దున్న వీరస్వామి
పూర్వ కార్యదర్శి, పూర్వ విద్యార్ధి సంఘం,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.


80వ జన్మదిన శుభాకాంక్షలు
మంచి తనానికి ప్రతిరూపం, అనురాగం పంచిపెట్టే మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు నిదర్శనం మీరు..
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
గూడ తాతారావు
PACS డైరెక్టర్, రాజాం గ్రామం,
సోంపేట మండలం
యజ్జల భీమరావు
రాజాం గ్రామం,
సోంపేట మండలం


80వ జన్మదిన శుభాకాంక్షలు
మంచి తనానికి ప్రతిరూపం,
అనురాగం పంచిపెట్టే మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు నిదర్శనం
మా మాస్టర్
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
కీలు లక్ష్మణస్వామి
కుత్తుమ, కంచిలి మండలం



80వ
జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, నిగర్వి, విద్యా వంతులు, సమాజ అభివృద్ధే ధ్యేయంగా
అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషిచేస్తున్న
గౌ॥ శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారికి
80వ జన్మదిన శుభాకాంక్షలు
తెప్పల తులసీదాస్-సావిత్రి
రిటైర్డ్ టీచర్, రాజాం గ్రామం,
సోంపేట మండలం.



జన్మదిన
శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
మంచి తనానికి ప్రతిరూపం,
అనురాగం పంచిపెట్టే
మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు
నిదర్శనం
మా మాస్టర్
కామ్రేడ్
పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
మామిడి గురుమూర్తి
అనంతపురం గ్రామం,సోంపేట మండలం



80వ జన్మదిన శుభాకాంక్షలు
Happy birthday
మా తాత గారైన గౌనవనీయులు
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
80వ జన్మదిన శుభాకాంక్షలు మరియు మామిడిపల్లి
గ్రామంలో ఆయన జీవిత చరిత్ర ఆధారంగా చేసుకుని
వ్రాయబడిన ఉద్యమ పథంలో - నా జ్ఞాపకాలు అనే
పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసున్న
అందరికీ స్వాగత సుమాంజలి
పాతిని కృష్ణారావు
Exceleron Software)
కుటుంబ సభ్యులు, మామిడిపల్లి, సోంపేట మం.



HAPPY BIRTHDAY
జన్మదిన శుభాకాంక్షలు
కార్యవర్గం
మామిడిపల్లి రైతు సంఘం
కామ్రేడ్ శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
గొరకల లింగరాజు
లాయర్
మర్రి లోకనాధం
మామిడిపల్లి
జుత్తు సింహాచలం
మామిడిపల్లి
తిమ్మల వీరాస్వామి
మామిడిపల్లి
గొరకల మన్మధరావు
మామిడిపల్లి
సూకల సోమేష్
మామిడిపల్లి
తెప్పల పాపారావు
మామిడిపల్లి
పాతిని అప్పలస్వామి
మామిడిపల్లి
గొరకల రామారావు
మామిడిపల్లి
కిల్లంశెట్టి కృష్ణ
మామిడిపల్లి
సొర్ర రామారావు
మామిడిపల్లి
పాతిని మాధవరావు
మామిడిపల్లి
పాతిని కామేశ్వరరావు
మామిడిపల్లి
దున్న వీరస్వామి
సర్పంచ్,కలిగాడ
మడియా కోటేశ్వరరావు
మామిడిపల్లి
గేదెల హేమరాజు
మామిడిపల్లి
గొరకల చినలక్ష్మీనారాయణ
మామిడిపల్లి
ఇప్పిలి భీమారావు
మామిడిపల్లి


80వ జన్మదిన శుభాకాంక్షలు
మంచి తనానికి ప్రతిరూపం, అనురాగం పంచిపెట్టే మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు నిదర్శనం మీరు
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మృత్యుంజయేశ్వర దేవాలయం
ముత్యాలపేట,
కవిటి మండలం.
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.


80వ జన్మదిన శుభాకాంక్షలు
మంచికి మర్యాదకి ప్రతిరూపం, సంస్కారం, విలువలు, అనురాగం పంచిపెట్టే
మానవత్వం స్నేహానికి నిలువెత్తు నిదర్శనం మా గురువు గారు
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి మాస్టరు గారు 80 వసంతాలు దిగ్విజయంగా
పూర్తి చేసుకొని 81వ సంవత్సరానికి అడుగుపెట్టిన శుభ సందర్భంగా.. జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
రెయ్యి కోదండ క్రిష్ణ
జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం గౌరవ అధ్యక్షులు,
రామక్రిష్ణ చార్టిబుల్ ట్రస్ట్, వ్యవస్థాపక అధ్యక్షులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం,
ఇచ్ఛాపురం నియోజకవర్గం.


80వ జన్మదిన శుభాకాంక్షలు
మా ఆత్మీయ మిత్రుడు, మంచి తనానికి
మారుపేరయిన
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి
మాస్టర్ గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
Ex సర్పంచ్, Ex UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
యర్ర విశ్వనాథం
రిటైర్డ్ హిందీ టీచర్, బారువ,
సోంపేట మండలం


80వ జన్మదిన శుభాకాంక్షలు
మంచి తనానికి ప్రతిరూపం,అనురాగం పంచిపెట్టే మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు నిదర్శనం మా మొకర గారు కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
సాహుకారి దివాకరరావు-పద్మావతి
జిల్లా అధ్యక్షులు, సోండికుల సంక్షేమ సంఘం
Ex సర్పంచ్, Ex PACS అధ్యక్షులు, 3సార్లు Ex మండల కో-ఆప్షన్ మెంబర్,
సీనియర్ టి.డి.పి. నాయకులు, మామిడిపల్లి, సోంపేట మండలం.


80వ జన్మదిన శుభాకాంక్షలు
మా ఆత్మీయ మిత్రుడు, మంచి తనానికి
మారుపేరయిన
కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి
మాస్టర్ గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
Ex సర్పంచ్, Ex UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
పి.ఎం సూర్యనారాయణ
రిటైర్డ్ టీచర్, బారువ, సోంపేట మండలం

క్రిష్ణమూర్తి మాస్టారు చిత్రమాలిక










































క్రిష్ణమూర్తి మాస్టారు చిత్రమాలిక










































జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
బానిస సంకెళ్ళ అంతం కోసం.. కష్టాల ఊబి నుంచి విముక్తి కోసం..
న్యాయపరమైన తీర్పు కోసం... బంగారు భవిష్యత్ కోసం..
చీకటి జీవితాలలో వెలుగు కోసం.. పోరాటమే మన ఆయుధం...
ఐకమత్యమే మన బలం.. ప్రజా చైతన్యమే తన శ్వాసగా భావిస్తూ...
నిత్యం ప్రజా శ్రేయొస్సు కోసం జీవిస్తూ.. నేడు 80వ పడిలోకి అడుగుపెడుతున్న
తాత గారు రాజకీయ కురువృద్ధులు
గౌ॥ శ్రీ పాతిని క్రిష్ణమూర్తి మాస్టర్ గారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం,
సోంపేట మండలం.
పాతిని శేషగిరి
సర్పంచ్, మామిడిపల్లి,
సోంపేట మండలం.
దున్న మాధవరావు
ఎం.పి.టి.సి, మామిడిపల్లి,
సోంపేట మండలం.
పాతిని నాని
వైయస్.ఆర్ సి.పి యుత్ కో-ఆర్డనేటర్,
మామిడిపల్లి, సోంపేట మండలం.


80వ జన్మదిన శుభాకాంక్షలు
మంచి తనానికి ప్రతిరూపం, అనురాగం పంచిపెట్టే మానవత్వం,
స్నేహానికి నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.E.d
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
కారాగి సన్యాసిరావు-పార్వతి
సిరిమామిడి, సోంపేట మండలం
శ్రీ వెంకట తిరుమల ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్
సిరిమామిడి
జె. సంతోషి కాష్యు ఇండస్ట్రీ
సిరిమామిడి
శ్రీ వెంకట తిరుమల పైయాస్ బ్రిక్ ఇండస్ట్రీ
మామిడిపల్లి


జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, మా ఆత్మీయ మిత్రుడు,
మంచి తనానికి మారుపేరయిన
మా ఆత్మీయ బంధువు
పాతిని క్రిష్ణమూర్తి గారికి
మా హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కర్రి నారాయణ-శారద
కుమారుడు: సాయివినీత్ కూతురు-అల్లుడు: సింధు- తామడ అశోక్ కుమార్
Software Enginers's
మనుమడు: కోశల్ రామ్
కామ్రేడ్ శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed, Rtd. HM
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
వియ్యంకులు : పామల సూర్యనారాయణ
కొడుకు-కోడలు : గోపాలకృష్ణ-వనిత మనవడు-మనవరాలు : సంజన - శిశిర్ వర్మ
కర్రి దమయంతి
కొడుకు-కోడలు : ధర్మరావు-తులసీభాయ్ మనవరాల్లు : సౌమ్య - శ్రావ్య
Software Enginers's


Happy Birthday
జన్మదిన శుభాకాంక్షలు
ఉద్యమ పథంలో - నా జ్ఞాపకాలు
అనేపుస్తకం అవిష్కరణ
సందర్బంగా గురువు గారికి
అభినందనలు...
స్నేహశీలి, నిగర్వి, విద్యా వంతులు, సమాజ అభివృద్ధే ధ్యేయంగా
అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషిచేస్తున్న మా మాస్టర్
గౌ॥ శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
కామ్రేడ్ శ్రీ పాతిని క్రిష్ణమూర్తి గారు, M.A., B.Ed, Rtd. HM
మాజీ సర్పంచ్, పూర్వ UTF జిల్లా అధ్యక్షులు,
CPM పార్టీ సీనియర్ నాయకులు,
మామిడిపల్లి గ్రామం, సోంపేట మండలం.
తిమ్మల రమేష్
MD., Excel chemtech,
హైదరాబాద్.
దుమ్ము నేతాజీ
సీనియర్ జర్నలిస్ట్, హైదరాబాద్.